ఆదిలాబాద్-మంచిర్యాల



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్



శనివారం 11 మే, 2024,
పేజీలు 06

## అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలి
### జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**ఆసిఫాబాద్ ప్రతినిధి 10 మే సూర్య మేజర్ న్యూస్**

లోక్‌సభ ఎన్నికలలో ఈ నెల 13న జరిగే పోలింగ్ లో అర్హత గల ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదాయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు స్వీప్ ఆక్టివిటీస్ లో భాగంగా చేపట్టిన 5కె రన్ కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి, అదనపు ఎస్పీ ప్రభాకర్ రావు తో కలిసి జెండా ఊపి ప్రారంభించి పాల్గొన్నారు. తరువాయి2లో

## వేసవికాలం పూర్తి అయ్యే వరకు త్రాగునీటి సరఫరాకు చర్యలు



**- జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**

**మంచిర్యాల ప్రతిధి,మే 10, సూర్య మేజర్ న్యూస్**

వేసవికాలం పూర్తి అయ్యే వరకు జిల్లా వ్యాప్తంగా ప్రజలందరికీ సరిపడా త్రాగునీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని హాజీపూర్ మండలంలో గల ఎల్లంపల్లి ప్రాజెక్టును మంచిర్యాల మున్సిపల్ కమీషనర్ మారుతి ప్రసాద్, మిషన్ భగీరథ ఈ. ఈ. మధుసూదన్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్లంపల్లి ప్రాజెక్టు సెగ్మెంట్ పరిధిలో వేసవికాలం పూర్తయ్యే వరకు నిరంతర త్రాగునీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని, మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి అందుతున్న త్రాగునీటి సరఫరా ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించాలని, సమస్యలు తలెత్తినట్లయితే త్వరితగతిన పరిష్కరించేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. మిషన్ భగీరథ పథకం క్రింద జిల్లాలో జరుగుతున్న నీటి సరఫరాపై ప్రతి రోజు నివేదిక అందించాలని తెలిపారు. నీటి వనరులు అందుబాటులో లేని ప్రాంతాలకు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా త్రాగునీటిని సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. పైప్లైన్ల లీకేజీ సమస్యలు, బోర్వెల్ల మరమ్మత్తులను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించి నీటి సరఫరాను పునఃరుద్దరించేలా త్వరితగతిన పనులు చేపట్టాలని తెలిపారు. వేసవి ఉష్ణోగ్రత అధికం అవుతున్న నేపథ్యంలో ప్రభావిత ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లతో సిద్దంగా ఉండాలి

**- పోలింగ్ రోజు ఏర్పాట్లు, 48 గంటల సైలెన్స్ పీరియడ్ ,రోల్ ఆఫ్ సెక్టోరోల్ అధికారుల విధుల పై టెలి కాన్ఫరెన్స్ ద్వారా దిశా నిర్దేశం - పోలింగ్ కేంద్రాల్లో త్రాగునీరు, కూలర్స్, షామియానా, టాయిలెట్స్, కరెంటు, చైర్స్ , వీల్ చైర్స్ ఏర్పాటు చేయాలి - పోలింగ్ కేంద్రాలలో గుర్తింపు కార్డులు లేని వారిని అనుమతించ రాదు - పోలింగ్ కేంద్రాలలోకి సెల్ ఫోన్లు తీసుకెళ్లరాదు - ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బందికి భోజనం ఏర్పాట్లు చేయాలి**

**- రిటర్నింగ్ అధికారి రాజర్షి షా**



**ఆదిలాబాద్ మే10 సూర్య మేజర్ న్యూస్**

పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లతో సిద్దంగా ఉండాలని,జిల్లా రిటర్నింగ్ అధికారి రాజర్షి షా,పోలింగ్ రోజు ఎన్నికల విధులను నిర్వహించే సిబ్బందితో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి,ఏర్పాట్లు, 48 గంటల సైలెన్స్ పీరియడ్,రోల్ ఆఫ్ సెక్టోరోల్ అధికారుల విధుల పై శుక్రవారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ రోజు ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా,అన్ని మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేసి ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగేందుకు అన్ని ఏర్పాట్లతో సిద్దంగా ఉండాలని ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు.నలభై ఎనిమిది గంటల సైలెన్స్ పీరియడ్‌లో నార్నూర్,గాదిగూడలో రేపు సాయంత్రం నాలుగు గంటల నుంచి సైలెన్స్ పీరియడ్ మొదలవుతుందని అన్నారు.మిగతా జిల్లాలో సాయంత్రం 6 గంటలకు సైలెన్స్ పీరియడ్ మొదలవుతుందని ఆన్నారు. 13వ తేదీ ఎన్నికలు పూర్తయ్యేంత వరకు ఈ సైలెన్స్ పీరియడ్ అమల్లో ఉంటుందని ఎంపీడీవోలు, ఎంపీవోస్, సెక్టార్ ఆఫీసర్, ఏఆర్వోస్,పంచాయతీ సెక్రెటరీలు, తరువాయి2లో

## రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించాలి..జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**నిర్మల్ ప్రతినిధి,మే10,సూర్య మేజర్ న్యూస్**

రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లోని తన ఛాంబర్‌లో వరి ధాన్యం కొనుగోళ్లు, అకాల వర్షాల వలన రైతులు నష్టపోకుండా తీసుకోవాల్సిన చర్యలు, తదితర అంశాల పై సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అకాల వర్షాలు కురుస్తున్నందున కొనుగోలు కేంద్రాల్లో రైతుల ధాన్యం తడిసిపోకుండా ఉండేందుకు సరిపడినన్ని టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. రానున్న రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ వారి హెచ్చరికల నేపథ్యంలో అధికారులంతా అప్రమత్తంగా ఉండి తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియకు ఎటువంటి ఆటంకాలు లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే మిల్లులకు తరలించాలని, తరలింపుకు అదనపు లారీలను ఏర్పాటు చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో తగినన్ని ధాన్యపు సంచులను అందుబాటులో ఉంచాలని, రైతులకు ఇబ్బందులు కలగకుండా టెంట్లు, త్రాగునీరు వంటి సౌకర్యాలు కాల్పించాలని ఆదేశించారు. ప్యాడీ క్లీనింగ్ యంత్రాల ద్వారా వరి ధాన్యాన్ని శుభ్రపరిచే విధంగా చూడాలని సూచించారు. అధికారులు క్షేత్ర స్థాయిలో కేంద్రాలను పరిశీలించి రోజూ వారి రిపోర్టులను సమర్పించాలని, విధులపై నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, డీఎస్ వో నందిత, డీఎం సివిల్ సప్లైయిస్ శ్రీకళ, డీసీవో నర్సయ్య, డీఆర్డీవో విజయలక్ష్మి, జిల్లా వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, మార్కెటింగ్ ఏడీ అశ్వాక్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**

మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత పౌరులకు రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు ఎంతో విలువైనదని, ఈ హక్కును సక్రమంగా వినియోగించుకుని అభివృద్ధికి పాటుపడే




నాయకత్వాన్ని ఎన్నుకోవాలని అన్నారు. ఎన్నికలలో వయస్సు అర్హత, ఓటరు జాబితాలో పేరు గల ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు తప్పనిసరిగా వినియోగించుకోవాలని అన్నారు. పోలింగ్ శాతాన్ని పెంపొందించే విధంగా కళాజాత ప్రదర్శన, ఇంటింటి ప్రచారం, వివిధ రకాల విస్తృత ప్రచార కార్యక్రమాల ద్వారా ప్రజలను చైతన్యపర్చడం జరుగుతుందని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు వారి పరిధిలో సిబ్బందితో కలిసి అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు వేసేలా ప్రోత్సహించాలని, ఓటు హక్కు కలిగిన వారు తప్పనిసరిగా తమ ఓటు హక్కు వినియోగించుకోవడంతో పాటు అర్హత గల వారి కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు అందరు ఓటు హక్కు వేసేలా చైతన్యపరచాలని తెలిపారు. లోక్‌సభ ఎన్నికలు-2024లో భాగంగా ఈ నెల 13వ తేదీన జరుగనున్న పోలింగ్‌లో వయస్సు అర్హత ఉండి ఓటరు జాబితాలో పేరు గల ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఎన్నికల నేపథ్యంలో స్వీప్‌లో భాగంగా ఓటు వినియోగం, ప్రాముఖ్యత తెలియజేసేందుకు జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. దీంట్లో భాగంగా హెూమ్ ఓటింగ్ ద్వారా ఆసిఫాబాద్‌లో వంద శాతం ఓటింగ్ సాధించామని సిర్పూర్‌లో కూడా సాధించేలా ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. ఎన్నికలలో ఎలాంటి కుల, మత, వర్గ, ప్రాంతాల వివక్ష లేకుండా, ప్రలోభాలకు గురి కాకుండా పోలింగ్ రోజున నిస్పక్షపాతంగా,నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు.విద్యార్థులు విద్యలో రాణించడంతో పాటు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, ప్రతిరోజు వ్యాయామం చేయాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించినట్లయితే టోల్ ఫ్రీ నం.1950, సి-విజిల్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని, భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం అందరితో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారులు, జిల్లా అధికారులు, యువతీ, యువకులు, విద్యార్థిని, విద్యార్థులు,బూత్ స్థాయి అధికారులు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## జైనూర్ ఆస్పత్రి తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

**జైనూర్ మే 10 సూర్య మేజర్ న్యూస్**

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని శుక్రవారం కొమరం భీం అసిఫాబాద్ జిల్లా రెవెన్యూ విభాగ0 అడిషనల్ కలెక్టర్ దాసరి వేణు తనిఖీ చేశారు. ఆస్పత్రిలో వైద్య సేవలు ఇతర విషయాలపై వైద్యాధికారి నాగర్ గౌంజ్ అశోక్, వైద్య ఉద్యోగులతో అడిగి తెలుసుకున్నారు. మండలంలో వ్యాధుల పరిస్థితులు, ఆసుపత్రిలో వైద్య ఉద్యోగుల ఖాళీలపై అడుగగా వైద్య అధికారుల పోస్టులు ఖాళీగా ఉన్నాయ్ వైద్యాధికారి అశోక్ వైద్య ఉద్యోగులు వివరించారు. దీంతో అడిషనల్ కలెక్టర్ స్పందించి వైద్య అధికారుల నియామకం చేస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జైనూర్ తాసిల్దార్ తిరుపతి, వైద్య అధికారి అశోక్, సూపర్వైజర్ సాంబలక్ష్మి, వైద్య ఉద్యోగులు పాల్గొన్నారు.



## పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లతో సిద్దంగా ఉండాలి

**- పోలింగ్ రోజు ఏర్పాట్లు, 48 గంటల సైలెన్స్ పీరియడ్ ,రోల్ ఆఫ్ సెక్టోరోల్ అధికారుల విధుల పై టెలి కాన్ఫరెన్స్ ద్వారా దిశా నిర్దేశం - పోలింగ్ కేంద్రాల్లో త్రాగునీరు,కూలర్స్, షామియానా,టాయిలెట్స్, కరెంటు,చైర్స్,వీల్ చైర్స్ ఏర్పాటు చేయాలి - పోలింగ్ కేంద్రాలలో గుర్తింపు కార్డులు లేని వారిని అనుమతించ రాదు - పోలింగ్ కేంద్రాలలోకి సెల్ ఫోన్లు తీసుకెళ్లరాదు - ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బందికి భోజనం ఏర్పాట్లు చేయాలి - రిటర్నింగ్ అధికారి రాజర్షి షా**

మొదటి పేజీ తరువాయి...

మున్సిపల్ కమిషనర్లు తీసుకునే చర్యలు ఈ సైలెన్స్ పీరియడ్‌లో ఎటువంటి ప్రచారాలు జరగడానికి వీలు లేదన్నారు .పార్టీ మీటింగ్ గాని, పార్టీ ర్యాలీ కానీ, పార్టీ ప్రచారం గానీ ఏమి జరగడానికి వీలు లేదని సూచించారు.144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు.144 సెక్షన్ అమలులో ఉంటుంది కాబట్టి ఐదు గురు కంటే ఎక్కువ మంది సమూహంగా ప్రచారం చేయకూడదని, ఒకవేళ జరిగితే పంచాయతీ సెక్రటరీలు, ఎంపీడీవోలు,ఎమ్మార్వోలు,వెంటనే స్పందించి ఈ సి ఐ ఆదేశాల మేరకు చర్యలు తీసుకోవడం, ప్రచారం జరగకుండా ఆపాలన్నారు.ఈ సైలెన్స్ పీరియడ్‌లో లౌడ్ స్పీకర్లు ఉపయోగించడం, ఫ్లెక్సీలు బ్యానర్లు పెట్టడం నిషేధమని అన్నారు. ఆదిలాబాద్ పార్లమెంటు నియోజవర్గానికి చెందిన ఓటర్ మాత్రమే ఈ నియోజకవర్గంలో ఉండాలి, ఈ పార్లమెంటు నియోజకవర్గం ఓటర్ కానట్లయితే ఏఆర్వోలు ఎమ్మార్వోలు ఎంపీడీవోలు పంచాయతీ సెక్రెటరీలు సెక్టర్ ఆఫీసర్లు అటువంటి వారిని గుర్తించాలని, పంచాయతీ సెక్రెటరీలు ఎంపీలు ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లు మీ పరిధిలో ఉన్న గెస్ట్ హౌస్, ఫంక్షన్ హాల్స్, సమూహమయ్యే ప్రదేశాలను తనిఖీ చేస్తూ వేరే పార్లమెంటు నియోజకవర్గం సంబంధించిన వ్యక్తులు ఉన్నారా, ఐదుగురు కంటే ఎక్కువ సమూహమయ్యారా, డబ్బుల పంపకం కానీ, భోజనాలు పెట్టడం కానీ చేస్తే ఎఫ్ ఎస్ టిద్వారా తగు చర్యలు తీసుకోవాలన్నారు. బల్క్ ఎస్ఎంఎస్‌కి సంబంధించి ఈ 48 గంటల సైలెన్స్ పీరియడ్‌లో నిషేధం ఉంటుందని. ఒకవేళ ఇలా జరిగితే ఉన్నతాధికారులకు సమాచారం అందించాలన్నారు.పంచాయతీ సెక్రటరీలు మున్సిపల్ కమిషనర్లు పోలింగ్ స్టేషన్‌కి ముందు 100 మీటర్లు సున్నం వేయించాలి. మీడియా వారికి అథారిటీ లెటర్ ఇవ్వడం జరిగిందని పోలీస్ శాఖ సిబ్బంది ఈ అథారిటీ లెటర్ చూసి అనుమతిస్తారని తెలిపారు.పోలింగ్ రోజు పార్టీ అభ్యర్థులకు గాని వారి ఏజెంట్లకు గాని ఒక్కో వెహికల్ అనుమతి ఉంది, అది కూడా 144 సెక్షన్ పరిమితులకులోబడి ఉపయోగించుకోవాలని తెలిపారు.పోలింగ్ కేంద్రాలలో కనీస మౌలిక వసతులు ఫర్నిచర్, త్రాగునీరు, కరెంటు, టాయిలెట్స్, షామియానా, కూలర్లు ఏర్పాటు చేయాలని, ఎన్నికల విధులలో ఉన్న పోలింగ్ సిబ్బందికి భోజన ఏర్పాట్లు చేయాలని అన్నారు. స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్(ఎస్ వో పి) కచ్చితంగా అనుసరించాలని,ఎఫ్ఎస్ టి, ఎస్ఎస్ టి, ఎమ్ సి సి, పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.48 గంటలు, 24 గంటలు చాలా కీలకమైనవని అన్నారు.ఎలాంటి రాజకీయ ప్రచారం, పాదయాత్రలు జరగకుండా చూడాలని, ప్రచార సామాగ్రి సీజ్ చేయాలని, మద్యం దుకాణాలు మూసివేయాలని అన్నారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనల మేరకు కచ్చితంగా అమలు చేయాలన్నారు.ఈవీఎం మెషిన్లను,పోలింగ్ కేంద్రాలకు తీసుకువెళ్లే వాహనాల పరిస్థితిని( కండిషన్)ను ముందుగానే సెక్టోరల్ అధికారులుపరిశీలించాలన్నారు.ఈ టెలి కాన్ఫరెన్స్‌లో ఏఆర్వోలు,రెవెన్యు,సెక్టోరల్ అధికారులు,సంబంధిత జిల్లా అధికారులు,ఎంపిడిఒలు ఎంఆర్‌వోలు,పంచాయితి సెక్రెటరీ, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 11వ తేదీన ఓటరు చైతన్యంపై 5కె రన్

**- జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి కిషన్**

**మంచిర్యాల,మే10, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లా కేంద్రంలోని ఐ.బి. చౌరస్తా నుండి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వరకు పార్లమెంట్ సాధారణ ఎన్నికలు-2024లో భాగంగా ఓటరు చైతన్యంపై జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఈ నెల 11వ తేదీ ఉదయం 5 గం.లకు 5కె రన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి కిషన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని యువతీ, యువకులు, స్వచ్ఛంద సంస్థలు, మహిళలు, ప్రజలకు, జిల్లాలోని ఉద్యోగులు, అధికారులు స్వచ్ఛందంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## మానవత్వం చాటిన మంచిర్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ బన్సీలాల్

**మంచిర్యాల టౌన్,మే 10, సూర్య మేజర్ న్యూస్:**




మంచిర్యాల పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ బన్సీలాల్ మనవత్వం చాటారు.పట్టణంలోని గంగ రోడ్ చెందిన పెట్టెం లక్ష్మి అనే వితంతువు, కూలీ పని చేస్తూ జీవనం సాగించే మహిళ మంచిర్యాల పోలీస్ స్టేషన్‌కు వచ్చి తన భర్త మద్యం తాగుడుకు అలవాటు పడి ఏ పని చేయకుండా అనారోగ్యంతో గత నెల క్రితం మరణించాడని, తనకు ముగ్గురు చిన్న పిల్లలు ఉన్నారని, తాను ప్రస్తుతం తన సోదరి ఇంట్లో తన ముగ్గురు పిల్లలతో కలసి ఉంటున్నా అని , పిల్లల పోషణ కూడా భారంగా ఉండటంతో ఐబీ చౌరస్తా వద్ద పంపిణి చేసే అంబలి తాగుపిస్తూ పిల్లల ఆకలి తీర్చుతూ జీవనం సాగిస్తున్నానని,శుక్రవారం రైల్వేస్టేషన్ సమీపంలో ఆటో డ్రైవర్ల సూచన మేరకు మంచిర్యాల ఇన్స్పెక్టర్ ను సంప్రదించి తన పరిస్థితిని వివరించడంతో మంచిర్యాల పోలీస్ తరపున ఆమెకు ఇన్స్పెక్టర్ బన్సీలాల్ రూ 5000/- తమ వంతు ఆర్థిక సహాయం చేసి మనవత్వం చాటారు.

## పల్లెల్లో ఆడవాళ్లను చూసి ఆర్టీసీ బస్సులు ఆపడం లేదు



**జైనూర్ మే 10 సూర్య మేజర్ న్యూస్**

జైనూర్ మండలంలోని బుసిమెట్ట క్యాంప్ ఉపాధి కూలీలు జ్వరం వచ్చిందని ఆసుపత్రికి పోదామని రోడ్డు మీద వచ్చి ఉదయం 11 గంటలకు ఆసిఫాబాద్ నుండి ఉట్నూర్ వెళ్తున్న ఉట్నూర్ డిపో బస్సును ఆపితే డ్రైవర్ ఆపలేదు మా ఆడవాళ్లను అంతా హీనంగా చూస్తున్న ఆర్టీసీ బస్సు డ్రైవర్లు ఆసిఫాబాద్ నుండి ఆదిలాబాద్ మధ్యల ఎక్కే ఆడవాళ్లకు బస్సు లు ఆపుతలేరు దిగే సమయంలో దిగే స్టేషన్ కాకుండా ముందు టేషన్లోకి దింపుతున్నారు ఇలా ఎందుకు మాకు జీరో టికెట్ కొట్టి గవర్నమెంట్ నుంచి వసూలు చేస్తున్నారు మేమేం మీ ఆర్టీసీలో ఫ్రీగా వస్తలేము అని ఆరోపించారు డిపో మేనేజర్ దీనిని దృష్టిలో ఉంచుకోవాలన్నారు.

## సొంత ఖర్చులతో బోరు మోటర్ వేయించిన మున్సిపల్ చైర్మన్ రాజు రా సత్యం

**ఖానాపూర్ రూరల్ మే 10. సూర్య మేజర్ న్యూస్.**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో 11వ వార్డులో హ్యాండ్ పంపు చెడిపోయిందని 11వ వార్డు ఆడపడుచులు మరియు ప్రజలు మున్సిపల్ చైర్మన్ కు చెప్పడంతో శుక్రవారం వెంటనే వాటర్ సప్లై సిబ్బందికి వెంట తీసుకువెళ్లి కొత్త మోటర్ సొంత డబ్బులతో వేయించినారు,అందుకుగాను 11వ వార్డు నుంచి ఆడపడుచులందరూ మున్సిపల్ చైర్మన్ కి దీవెనలు ఇచ్చారు ఇందులో, జహీద్ భాయ్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగులకు,వేతనంతో కూడిన సెలవు

### - రిటర్నింగ్ అధికారి రాజర్షి షా



**ఆదిలాబాద్ మే 10 సూర్య మేజర్ న్యూస**

ఈ నెల 13 న పార్లమెంటు ఎన్నికల పోలింగ్ జరగనున్న సందర్భంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా ప్రభుత్వం వేతనంతో కూడిన సెలవు దినంగా ప్రకటించిందని అదిలాబాద్ పార్లమెంటు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజర్షి షా,శుక్రవారం తెలిపారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.సోమవారం 13 న జరగనున్న పోలింగ్ సందర్భంగా అన్ని ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలకు, పరిశ్రమలకు వేతనంతో కూడిన సెలవు దినంగా ప్రకటించారని,ఓటర్లు ఈ సెలవు రోజున తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు.

### ఓటు వేసేందుకు గుర్తింపు కార్డు తప్పనిసరి తీసుకెళ్ళాలి. కలెక్టర్ రాజర్షి షా

ఈ నెల 13 జరగనున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాలకు వెళ్ళేటపుడు తమతో 13 రకాల కార్డులలో ఏదైనా ఒకటి తమ వెంట తీసుకెళ్లాలని రిటర్నింగ్ అధికారి రాజర్షి షా తెలిపారు. 1) ఓటర్ కార్డు 2) ఆధార్ కార్డు 3) ఎం.ఎన్.ఆర్.ఇ. జి.ఏ జాబ్ కార్డు 4) ఫోటోతో ఉన్న పోస్ట్ ఆఫీస్ పాస్బుక్ 5) కార్మిక మంత్రిత్వ శాఖ ఇచ్చిన హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు 6) డ్రైవింగ్ లైసెన్స్ 7) పాన్ కార్డ్ 8) లేబర్ గుర్తింపు కార్డు 9) ఇండియన్ పాస్పోర్ట్10) ఫోటోతో ఉన్న పెన్షన్ డాక్యుమెంట్,11) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ గుర్తింపు కార్డు,12) ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు ఇచ్చిన అధికారిక గుర్తింపు కార్డు 13) దివ్యాంగుల గుర్తింపు కార్డు.ఇందులో ఏదైనా ఒకటి వెంట తీసుకెళ్ళాలని కోరారు.

### మోడల్ స్కూల్‌లో ఇంటర్మీడియట్

## ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

**ఆసిఫాబాద్ ప్రతినిధి 10 మే సూర్య మేజర్ న్యూస్**

జిల్లా కేంద్రంలోని తెలంగాణ మోడల్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ, బైపీసి, సీఈసీ, ఎంఈసీ గ్రూపులలో గ్రూపుకు 40 చొప్పున మొత్తం 160 సీట్లు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. పదవ తరగతిలో సాధించిన మెరిట్ ఆధారంగా రోస్టర్ ప్రకారం ఎంపిక ఉంటుందని తెలిపారు. దరఖాస్తు చేయుటకు గడువు ఈ నెల 25వ తేదీతో ముగుస్తుందని, ఈ నెల 27వ తేదీన ఎంపిక జాబితా విడుదల చేసి 29 నుండి 31వ తేదీ వరకు ధృవ పత్రాల పరిశీలన చేసి ప్రవేశాలు కల్పిస్తామని తెలిపారు. చివరి తేదీ 25-5-24 ముగుస్తుంది .ఆసక్తిగల విద్యార్థులు w w wt.smodelschools.comవెబ్సైట్ ద్వారా ఎటువంటి దరఖాస్తు రుసుము లేకుండా ఉచితంగా దరఖాస్తు చేసుకోవచ్చని, పదవ తరగతి ఉత్తీర్ణులైన బాలబాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



### బాధిత కుటుంబానికి

## నిత్యవసరాలు అందజేసిన ఎస్సై సాగర్



**వాంకిడి, మే 10,సూర్య మేజర్ న్యూస్,**

వాంకిడి మండలం నవేగాం గ్రామ పంచాయతి ఫరిధిలోని టోక్కిగూడ గ్రామానికి చెందిన రాజక్కకు గత సంవత్సరంలో వన్య ప్రాణుల కోసం అమర్చిన విద్యుత్ తీగలు తగలి రెండు కళ్లు కోల్పోయాయి. ఈ మేరకు వాంకిడి పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం బాధితురాలిని ఎస్సై సాగర్ పరామర్శించారు. ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కే.సురేష్ కుమార్ ఐపీఎస్ అదేశాల మేరకు ఆర్థిక సహాయంతో పాటు 25 కిలోల బియ్యం,నిత్యవసర సరకులు, అందించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ..రైతులు వారి పంట పొలాలను అడవి పందులు, ఇతర జంతువుల నుండి రక్షించుకునేందుకు విద్యుత్ తీగలు అమర్చడం వలన అవి ప్రమాదాలకు దారి తీస్తున్నయని, కొన్నిసార్లు విద్యుత్ తీగలకు తగిలి అమాయక ప్రజలు చనిపోయిన ఘటనలు జిల్లాలో జరిగాయని అన్నారు. కావున ఎవరైనా అక్రమంగా విద్యుత్ తీగలను అమర్చితే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

### ఘనంగా అష్టభుజ

## వేణుగోపాలస్వామి వార్షికోత్సవం

**లక్ష్మణ చాంద: మే 10,సూర్య మేజర్ న్యూస్:**

మండల కేంద్రంలో కొలువై ఉన్న శ్రీ అష్టభుజ వేణుగోపాల స్వామి 13వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో రెండు రోజుల నుండి ఉత్సవాలు జరుగుతున్నాయి. అందులో పుణ్యవచనం, అంకురారోపణము,అగ్ని ప్రజ్వలన, మంటపారాధనలు, ఆవావిక దేవతల ఆరాధన, పూజలను నిర్వహించారు. శుక్రవారం స్వామివారి కళ్యాణంతో పాటు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.శనివారం రోజున పూర్ణాహుతి కార్యక్రమంతో స్వామివారి ఉత్సవాలు ముగుస్తాయని ఆలయ పూజారులు మధు, ప్రహ్లాద శర్మ తెలిపారు. ఈ కార్యక్రమానికి జడ్పిటిసి ఓస రాజేశ్వర్, ఎంపీపీ అడ్వాల పద్మా రమేష్, మాజీ సర్పంచులు సురకంటి ముత్యంరెడ్డి, అట్ల రాంరెడ్డి, నాయకులు ఈటల శ్రీనివాస్, రవి కిరణ్, పోశెట్టి, నాగుల రాజ్ కుమార్, వీడీసీ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## పుస్తెలతాడు దొంగిలించిన దొంగ అరెస్టు



**కాసిపేట్, ఏప్రిల్ 10 సూర్య మేజర్ న్యూస్**

నిద్రిస్తున్న మహిళ నుంచి బంగారం పుస్తెలతాడును దొంగలించిన దొంగను అరెస్ట్ చేసినట్లు బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ.. ఏప్రిల్ 28 రాత్రి లంబాడి తండ గ్రామంలో నిద్రిస్తున్న మహిళల నుంచి బంగారం పుస్తెలతాడు దొంగలించిన కాసిపేట మండలం ధర్మరావుపేట గ్రామానికి చెందిన చరణ్(31)అనే నేరస్తుడిని అరెస్టు చేశామన్నారు. తులంన్నరా బంగారు పుస్తెలతాడు ఒక సెల్ఫోన్ స్వాధీనం చేసుకున్నామన్నారు, నేరస్తులు సులభంగా డబ్బులు సంపాదించవచ్చు అని దురుద్దేశంతో దొంగతనాలు చేయడం జరిగింది, వారి గ్రామంలో దొంగతనం చేస్తే ఎవరైనా గుర్తుపడతారని పక్క గ్రామంలో దొంగతనం చేస్తే ఎవరు గుర్తు పట్టరని ,రాత్రి ఎవరైనా ఆడవాళ్లు బయట పడుకుంటే చూసి వాళ్ళ ముఖంపై కారం చెల్లి ,వారి మెడలో గల బంగారు పుస్తెల తాడును తీసుకొని పారిపోవాలని లంబడి తండ గ్రామంలో మహిళ కంట్లో కారం కొట్టి, మెడ నుండి బంగారం గుంజుకొని పారిపోయారు అని ఏసిపి తెలియజేశారు. దొంగతనాలకు ఎవరు పాల్పడిన కఠిన శిక్ష తప్పదని, చెడు మార్గాన్ని వదిలి అందరూ మంచి మార్గంలో నడవాలని అదే శ్రేయస్కరమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సిఐ దేవపూర్ ఎస్ఐలు కానిస్టేబుల్స్ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా జగత జ్యోతి

## మహాత్మ బసవేశ్వర జయంతి

**బోథ్, మే 10, సూర్య మేజర్ న్యూస్**

ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలంలోని మర్లపల్లి గ్రామంలో శుక్రవారం 891 జయంతిని పురస్కరించుకొని గ్రామంలో లింగాయత్ లింగ బలిజ సంఘం అధ్యక్షులు లాడేవార్ దేవేందర్ జగత్ జ్యోతి మహాత్మా బసవేశ్వర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీస్తు శకము 1134 ఆనంద నామ సంవత్సరంలో నేటి కర్నాటక బీజాపూర్ జిల్లా బాగేవాడి గ్రామంలో జన్మించారని. అయనా స్త్రీ పురుషలను అసమానతలను బాల్యవిహాలను సతి సాగమనం వంటి దురాచారాలను ఎదుర్కొనేందుకు ఆనాడే కృషి చేశాడుని దురాచారాలు స్వార్థపరుల సృష్టి అంటూ వాటిపై సమర్భేరి మోగించి సాంఘిక విప్లవకారుడుగా బసవన్న సర్వ సమానత్వమే శాంతికి మూలమని ఉపదేశించారని అన్నారు. వీర శైవ సాంప్రదాయాన్ని వీరశైవ సాంప్రదాయాన్ని మహోత్సవంగా ప్రజల్లోకి తీసుకెళ్లిన గొప్ప భక్తుడు బసవేశ్వరుడని. లింగాయత్ ధర్మ సృష్టికర్త అయిన మహాత్మా బసవేశ్వరుడు మహా మానవతవాది సంఘసంస్కర్త కులమత వరుగవరణ వ్యవస్థను రూపుమాప దానికి క్రీస్తుశకము 12వ శతాబ్దంలో పూనుకున్న సాంఘిక విప్లవ కారుడు అని స్త్రీ పురుష అసమానతలు తొలగించడానికి విశేష కృషి చేసిన గొప్ప అభ్యుదయ వాది మహాత్మా బసవేశ్వరుడు అని అన్నారు.ఈ కార్యక్రమంలో మర్లపల్లి సర్పంచ్ దేవేందర్ లింగాయత్ లింగ బలిజ కుల సంఘాల పెద్దలు యువకులు ఇతర కులాల సంఘాల సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
శనివారం 11 మే 2024

## పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు

# పూర్తి స్థాయి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి

**- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్**

**ఆసిఫాబాద్ ప్రతినిధి 10 మే సూర్య మేజర్ న్యూస్**

పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు పూర్తిస్థాయి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లు, సహాయ ఎన్నికల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి



మాట్లాడుతూ ఈనెల 13వ తేదీన జరగనున్న లోక్ సభ ఎన్నికల పోలింగ్ కార్యక్రమంలో ఎలాంటి అవకతవకలు జరుగకుండా పూర్తి స్థాయి ఏర్పాట్లతో పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో ప్రజలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడంతో పాటు పోలింగ్ నిర్వహణలో పొరపాట్లకు తావు లేకుండా అధికారులు సమన్వయంతో పనిచేసి ఎన్నికలను విజయవంతం చేసే దిశగా కృషి చేయాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 001-ఆదిలాబాద్ (ఎస్. టి.) పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని జిల్లాలో 001-సిర్పూర్, 005-ఆసిఫాబాద్ (ఎస్. టి.) అసెంబ్లీ సెగ్మెంట్లలో ఈనెల 13వ తేదీన జరగనున్న ఎన్నికల కొరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేశామని, సిర్పూర్ నియోజకవర్గం లో 320 పోలింగ్ కేంద్రాలకు గాను 40 రూట్లుగా విభజించి 40 మంది సెక్టార్ అధికారులను నియమించడం జరిగిందని, ఆసిఫాబాద్ నియోజకవర్గంలో 356 పోలింగ్ కేంద్రాలకు 51 రూట్లు విభజించి 501 మంది సెక్టర్ అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. హోమ్ ఓటింగ్ ద్వారా 85 సంవత్సరాల వయసు పైబడిన వయోవృద్ధులు, పోలింగ్ కేంద్రాలకు రాలేని దివ్యాంగులు ఇంటి వద్ద నుండి ఓటు హక్కు వినియోగించుకున్నారని, ఇందు కొరకు జిల్లాలో ప్రత్యేక బృందాలను నియమించి చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. అత్యవసర సేవలు అందిస్తున్న వారు, ఎన్నికల విధులు నిర్వహిస్తున్న వారు తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకునేందుకు జిల్లాలోని కాగజ్ నగర్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారుల కార్యాలయాల్లో ఈ నెల 3వ తేదీ నుండి 10వ తేదీ వరకు హెల్ప్




ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేసి అవసరమైన చర్యలు తీసుకున్నామని తెలిపారు. పోలింగ్ రోజు సమీపిస్తున్నందున 72, 48 గంటలలో తనిఖీలు ముమ్మరంగా చేపట్టేందుకు ఫ్లయింగ్, స్టాటిస్టికల్, వీడియో సర్వేయలెన్స్ బృందాల ద్వారా పర్యవేక్షిస్తూ చెక్ పోస్టుల వద్ద తనిఖీలు చేపట్టడం జరుగుతుందని, పోలింగ్ కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాల వద్ద సెక్టార్ అధికారుల వారీగా కౌంటర్లు ఏర్పాటు చేసి పోలింగ్ సిబ్బందికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, పోలింగ్ సిబ్బంది సాయంత్రం 4 గంటల లోగా పోలింగ్ కేంద్రాలకు చేరుకునే విధంగా కార్యచరణ అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రం వద్ద అల్పాహారం, భోజనాల అనంతరం సిబ్బందిని తరలించేందుకు ఏర్పాట్లు చేయడం జరిగిందని, వాహనాలకు జిపిఎస్ ఏర్పాటు చేసి పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. 48 గంటల పాటు 144 సెక్షన్ అమలు చేయడం జరుగుతుందని, ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నామని తెలిపారు. మీడియా, సోషల్ మీడియాలో వచ్చే ప్రచారాలను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటున్నామని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో లోపల, బయట సిసి కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని, పోలింగ్ కేంద్రాలలో ఫర్నిచర్, ఫ్యాన్లు, నిరంతర విద్యుత్ సరఫరా, షామియానాలు, త్రాగునీరు, మూత్రశాలలు ఇతర అన్ని సౌకర్యాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. టోల్ ఫ్రీ, సి-విజిల్ ద్వారా అందిన నిబంధనల ఉల్లంఘన, ఎన్నికల సంబంధిత ఫిర్యాదులపై తక్షణమే స్పందించి చర్యలు తీసుకుంటున్నామని, ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద వైద్య సిబ్బంది, మందులు, ఓ. ఆర్. ఎస్. ప్యాకెట్లను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేసేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు చేపడుతున్నామని, పోలింగ్ సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు సురక్షితంగా చేరుకొని ఓటింగ్ కార్యక్రమం ముగిసిన అనంతరం తిరిగి వచ్చే విధంగా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఎన్నికల నిర్వహణలో భాగంగా ఓటరు స్లిప్పులు పంపిణీ పూర్తి చేయడం జరిగిందని, మోడల్ పోలింగ్ కేంద్రాలను అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. పోలింగ్ రోజున మాక్ పోల్ నిర్వాహణకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఎన్నికల నిర్వహణ ప్రశాంతంగా జరిగేలా పూర్తిస్థాయి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల నోడల్ అధికారులు, ఎన్నికల తహసిల్దార్ మధుకర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దూర భారంతో విద్యార్థులు అవస్థలు

**- పట్టించుకోని కాకతీయ యూనివర్సిటీ ఉన్నతాధికారులు. - కాకతీయ యూనివర్సిటీ డిగ్రీ పరీక్ష కేంద్రాల కేటాయింపులో అంతా మాయ - నిర్మల్ జిల్లా డిగ్రీ విద్యార్థులకు ఆదిలాబాద్ జిల్లా బోథ్'లో పరీక్ష కేంద్రం - నిర్మల్ జిల్లా సారాంపూర్, దిలార్ పూర్ డిగ్రీ విద్యార్థులకు బోథ్ వాగ్దేవి డిగ్రీ కళాశాలలో పరీక్ష కేంద్రం - రెండు కళాశాలల యజమాన్యాలు ఒక్కటనేనా..?**



**బోథ్ మే 10 సూర్య మేజర్ న్యూస్**

ప్రైవేటు విద్యా వ్యవస్థ వ్యాపారంగా మారింది. మా కాలేజీలో పాస్ గ్యారెంటీ అంటూ విద్యార్థులను చేర్చుకుని ప్రైవేటు కళాశాల యాజమాన్యాలు వ్యాపారం చేస్తున్నాయని ఆరోపణలు లేకపోలేదు. నిర్మల్ జిల్లాకు చెందిన సారాంపూర్, దిలార్ పూర్ మండలాలలోని ప్రైవేటు డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండల కేంద్రంలోని వాగ్దేవి డిగ్రీ కళాశాలలో పరీక్ష కేంద్రాలు కేటాయించడం తమ కళాశాల విద్యార్థుల పాస్ పర్సెంటేజీ పెంచుకోవడం కోసమేనని విమర్శలు వెలువెత్తుతున్నాయి. కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ కళాశాల విద్యార్థులకు పరీక్షలు జరుగుతున్నాయి. నిబంధనల ప్రకారం ఏ జిల్లా విద్యార్థులకు అదే జిల్లాకు సంబంధించి దగ్గరలో ఉన్న డిగ్రీ కళాశాలలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయాలి. కానీ నిర్మల్ జిల్లా విద్యార్థులకు దాదాపు 70 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆదిలాబాద్ జిల్లాలోని బోథ్ మండల కేంద్రంలో వాగ్దేవి డిగ్రీ కళాశాలలో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయడంపై పలు అనుమానాలు తావిస్తున్నాయి. నిర్మల్ జిల్లాలోని సారంగాపూర్, ఆదిలాబాద్ జిల్లాలోని బోథ్ మండల కేంద్రంలోని డిగ్రీ కళాశాల యజమాన్యాలు ఒకటేనని..? సారంగాపూర్, దిలార్ పూర్ మండలాలలోని డిగ్రీ విద్యార్థులకు బోథ్ మండల కేంద్రంలో పరీక్ష కేంద్రం కేటాయించడంతో తమ విద్యార్థులు సునయాసరంగా పాస్ చేయించడం కోసమేనని రెండు జిల్లాలలో హాట్ టాపిక్'గా మారింది. కాకతీయ యూనివర్సిటీ ఉన్నత విద్య అధికారులు సంబంధిత కళాశాలలపై చర్యలు తీసుకొని విద్యార్థులకు దూర భారం తగ్గించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

### ఆనారోగ్యానికి గురవుతున్న విద్యార్థులు.

డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు రాసేందుకు 70 కిలోమీటర్ల దూరం నుంచి ఎండలో బస్సు ప్రయాణం చేసి పరీక్ష కేంద్రానికి చేరుకుంటున్న విద్యార్థులు ఎండ దెబ్బతో ఆనారోగ్యం గురి అవుతున్నట్లు.పలువురు అంటున్నారు. ఇటీవల ఎనిమిది మంది విద్యార్థులు వాంతులు చేసుకున్నట్లు కూడ,పలువురు తెలిపారు.ఒక పక్క పరీక్ష ఒత్తిడి,మరోపక్క ఎండ తీవ్రత విద్యార్థులకు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయని, పోషకులు అంటున్నారు.

# నిబంధనల మేరకు ఆఖరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

**- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్**

**మంచిర్యాల,మే 10, సూర్య మేజర్ న్యూస్ :**

రైతు సంక్షేమం, అభివృద్ధిలో భాగంగా జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా నిబంధనలకు మేరకు రైతుల వద్ద నుండి ఆఖరి గింజ వరకు కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, ఐ. కె. పి., ప్రాథమిక సహకార సంఘాల పరిధిలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో ఇప్పటి వరకు 8 వేల 834 మంది రైతుల వద్ద నుండి 63 వేల 166 మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని కొనుగోలు చేసి 55 కోట్ల 71 లక్షల రూపాయల చెల్లింపులు చేయడం జరిగిందని తెలిపారు. వరి ధాన్యం విక్రయించడంలో రైతులు అధైర్య పడవద్దని, నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి కొనుగోలు కేంద్రాలలో విక్రయించాలని, ధాన్యం తడిచినట్లైతే ఆరబెట్టి తీసుకువస్తే కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని, ఇతర వివరాలు, సందేహాల నివృత్తి కొరకు 6303928682 నెంబర్ లో సంప్రదించవచ్చని తెలిపారు.



**ఆమాట్లాడుతున్న అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్**

సూర్య
www.suryaa.com
శనివారం 11 మే 2024



# పారదర్శకమైన ఎన్నికల నిర్వహణకు కృషి చేయాలి

## - రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్




**మంచిర్యాల ప్రతినిధి,మే10,సూర్య మేజర్ న్యూస్ :** లోకసభ ఎన్నికలు-2024లో భాగంగా ఈ నెల 13వ తేదీన జరుగనున్న పోలింగ్ కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లు, సహాయ ఎన్నికల అధికారులతో ఎన్నికల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ




సందర్భంగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి మాట్లాడుతూ లోకసభ ఎన్నికల పోలింగ్ కార్యక్రమంలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పూర్తి స్థాయి ఏర్పాట్లతో పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఎన్నికల విధులు కేటాయించబడిన అధికారులు, సిబ్బంది తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని, ఎన్నికల సంబంధిత నమూనాలలో నిర్ణీత గడువులోగా నివేదికలను ఖచ్చితంగా సమర్పించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో ప్రజలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడంతో పాటు పోలింగ్ నిర్వహణలో పొరపాట్లకు తావు లేకుండా అధికారులు సమన్వయంతో పని చేసి ఎన్నికలను విజయవంతం చేసే దిశగా కృషి చేయాలని తెలిపారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాలలో పంపిణీ ఆలస్యం కాకుండా అవసరమైన మేర కౌంటర్లు ఏర్పాటు చేయాలని, సూక్ష్మ పరిశీలకుల కొరకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని తెలిపారు. పోలింగ్ రోజున మాక్‌పోల్ ప్రక్రియ అనంతరం ఓటింగ్ ప్రారంభమైన అనంతరం ప్రతి 2 గంటలకు సెక్టార్ అధికారులు పోలింగ్ శాతం నివేదికతో పాటు సెక్టార్ అధికారులకు కేటాయించిన 3 రకాల నమూనాలను సమర్పించాలని తెలిపారు. ఫ్లయింగ్,స్టాటిస్టికల్ సర్వేయలెన్స్ బృందాలు 24/7 విధులు నిర్వహించాలని, అవసరమైన మేరకు సిబ్బంది సంఖ్య పెంచుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల నిబంధనల ఉల్లంఘనపై టోల్ ఫ్రీ, సి-విజిల్ ద్వారా అందే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని తెలిపారు. ఈ.వి.ఎం. తరలింపు సమయంలో సెక్టార్ అధికారులు, పోలీసు శాఖ సమన్వయంతో బందోబస్తు చర్యలు తీసుకోవాలని, పోలింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం ఈ.వి.ఎం. లను స్ట్రాంగ్ రూమ్లకు తరలించి రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో భద్రపరచాలని తెలిపారు. పోలింగ్ రోజున మాక్‌పోల్ సమయంలో బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు, వి.వి. ప్యాట్లలో సమస్య తలెత్తినట్లయితే సెక్టార్ అధికారులు, ప్రిసైడింగ్ అధికారుల సూచన మేరకు మార్చాలని, అసలు పోలింగ్ సమయంలో బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్లలో సమస్య తలెత్తినట్లయితే మొత్తం యూనిట్లు, వి.వి. ప్యాట్ అయితే వి.వి. ప్యాట్ను మాత్రమే మార్చాలని, సంబంధిత వివరాలతో నివేదిక అందించాలని తెలిపారు. పోలింగ్ సమయంలో ఎలాంటి సమస్య తలెత్తినా ఎన్నికల అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రీ పోల్డే, పోల్డే రోజున ప్రకటనల కొరకు మీడియా మానిటరింగ్ సర్టిఫికేషన్ కమిటీ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని, 144 సెక్షన్, డ్రై డే లను ఖచ్చితంగా అమలు చేయాలని తెలిపారు. వేసవి దృష్ట్యా ఎన్నికల విధులు నిర్వహించు అధికారులు, సిబ్బందితో పాటు ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాలకు వచ్చే ప్రజలకు త్రాగునీరు, నీడ, ఫ్యాన్లు, మూత్రశాలలు, ర్యాంపు సౌకర్యాలు కల్పించడంతో పాటు ఓ. ఆర్.ఎస్. ప్యాకెట్లు, మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఈ.వి.ఎం. పంపిణీ కేంద్రాలు, పోలింగ్ కేంద్రాలలో అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా ఉండేలా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని, అంతర్రాష్ట్ర, అంతర్ జిల్లా చెక్ పోస్టుల వద్ద

**వాహన తనిఖీలను పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు.**

జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ మాట్లాడుతూ 002-పెద్దపల్లి (ఎస్.సి.) పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని జిల్లాలో 002 - చెన్నూర్ (ఎస్.సి.)లో 227, 003-బెల్లంపల్లి (ఎస్.సి.)లో 227, 004-మంచిర్యాలలో 287 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రూట్ అధికారులు, సెక్టార్, ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్, ఇతర ప్రిసైడింగ్ అధికారులు, సూక్ష్మ పరిశీలకులు, ప్రత్యేక బృందాలను నియమించి ఎన్నికల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు లేకుండా నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. హోమ్ ఓటింగ్ ద్వారా 85 సం.ల వయసు పైబడిన వయోవృద్ధులు, పోలింగ్ కేంద్రాలకు రాలేని దివ్యాంగులు ఇంటి వద్ద నుండి ఓటు హక్కు వినియోగించుకునేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు అత్యవసర సేవలు అందిస్తున్న వారు, ఎన్నికల విధులు నిర్వహిస్తున్న వారు తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకునేందుకు జిల్లాలో 3 ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేసి అవసరమైన చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఎన్నికల నిబంధనల మేరకు 72, 48 గంటలలో తనిఖీలు ముమ్మరంగా చేపట్టేందుకు ఫ్లయింగ్, స్టాటిస్టికల్, వీడియో సర్వేయలెన్స్ బృందాల ద్వారా పర్యవేక్షిస్తూ చెక్ పోస్టుల వద్ద తనిఖీలు చేపట్టడం జరుగుతుందని, పోలింగ్ కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాల వద్ద సెక్టార్ అధికారుల వారీగా కౌంటర్లు ఏర్పాటు చేసి పోలింగ్ సిబ్బందికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నామని తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్‌కాస్టింగ్ కొరకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, నిబంధనల ఉల్లంఘన, ఎన్నికల సంబంధిత ఫిర్యాదులపై సి-విజిల్, కంట్రోల్ రూమ్, టోల్ ఫ్రీ ద్వారా అందుతున్న ఫిర్యాదులపై తక్షణమే స్పందించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేసేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాహుల్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి వి. రాములు, ప్రత్యేక ఉప పాలనాధికారి (ఎల్.ఎ., ఆర్&ఆర్) డి.చంద్రకళ, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు, ఎన్నికల విభాగం సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు ఉత్తర్వుల మేరకు ఈ.వి.ఎం.ల విడుదల

### - జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



**మంచిర్యాల,మే10, సూర్య మేజర్ న్యూస్ :** తెలంగాణ శాసనసభ సాధారణ ఎన్నికలు-2023లో 004-మంచిర్యాల నియోజకవర్గ ఫలితాలపై అభ్యంతరాన్ని తెలియజేస్తూ తెలంగాణ హైకోర్టులో కేసు నమోదు కాగా పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల దృష్ట్యా న్యాయస్థానం మధ్యంతర ఉత్తర్వుల మేరకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను విడుదల చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని హాజీపూర్ మండలం ముల్కల్లలోని ఐజా ఇంజనీరింగ్ కళాశాలలోని కౌంటింగ్ కేంద్రంలోని 004-



మంచిర్యాల నియోజకవర్గ స్ట్రాంగ్‌రూమ్లో భద్రపరిచిన హైకోర్టు కేసు సంబంధిత ఈ.వి.ఎం.లను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు,కేసుతో ప్రమేయం ఉన్న వారి తరుపున హాజరైన ప్రతినిధుల సమక్షంలో ఈ.వి.ఎం.లను విడుదల చేసి నస్పూర్లోని ఈ.వి.ఎం. డిస్ట్రిక్ట్ వేర్హౌజ్కు తరలించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి వి.రాములు, ఎన్నికల తహశిల్దార్ శ్రీనివాస్, రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### కార్పొరేట్ కళాశాలల్లో

## విద్యా సంవత్సరానికి దరఖాస్తుల స్వీకరణ

### - జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు పోటు రవీందర్‌రెడ్డి

**మంచిర్యాల,మే10, సూర్య మేజర్ న్యూస్ :** 2024-25 విద్యా సంవత్సరానికి గాను ప్రైవేట్ / కార్పొరేట్ కళాశాలల్లో ఇంటర్ తో పాటు ఎంసెట్ కోచింగ్ ప్రవేశం పొందేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు పోటు రవీందర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 15వ తేదీ నుండి 30వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివి 10వ తరగతిలో 7 జి.పి.ఎ. ఆపైన ఫలితాలు సాధించిన ఎస్.సి. / ఎస్.టి. / బి.సి. / మైనార్టీ / దివ్యాంగ విద్యార్థినీ, విద్యార్థులు ఈ-పాస్ వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. 10వ తరగతిలో మెరిట్ ఆధారంగా విద్యార్థులకు ఆన్లైన్ ద్వారా ప్రవేశం కల్పించడం జరుగుతుందని, ఇతర వివరాలకు www.telanganaepass.cgg.gov.in వెబ్సైట్లో సంప్రదించవచ్చని, ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## నగేష్ పేరు చెప్తే ఓట్లు రావని నరేంద్ర మోదీ, రాముని పేరు చెప్పుకొని గెలవాలని చూస్తున్నరు..పిఏసిఎస్ డైరెక్టర్ గొర్ల రాజు యాదవ్

బోథ్ మే,10, సూర్య మేజర్ న్యూస్: ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గ కేంద్రం లో కాంగ్రెస్ శ్రేణులు విస్తృత ప్రచారం చేస్తున్నారు. ఎన్నికలు దగ్గర పడటం తో పల్లె పల్లెనా ప్రచారం తో హోరెత్తిస్తున్నారు. ఈ సందర్భంగా పిఏసిఎస్ డైరెక్టర్ గొర్ల రాజు యాదవ్ మాట్లాడుతూ గతంలో నగేష్ ఎమ్మెల్యేగా, మంత్రిగా, ఎంపీగా పదవులు అనుభవించి ఈ ప్రాంతానికి ఆయన చేసిన అభివృద్ధి శూన్యం అని అన్నారు. ఆయన చేసిన పాపమే ఇవ్వాళా బోథ్ ప్రాంతం వెనకబాటుకు కారణమైందని మళ్ళీ అలాంటి నాయకున్ని గెలిపిస్తే ఈ ప్రాంతం మరింత నిర్లక్ష్యానికి గురవుతుందని అన్నారు.ఎలాగో నగేష్ పేరు చెబితే ఓట్లు రావని నరేంద్రమోదీ పేరు చెప్పుకుంటూ ఓట్లు అడుగుతున్నారని ఏద్దేవా చేశారు. కాని నరేంద్ర మోడీ పేరు చెప్పిన బోథ్ ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని ఎప్పుడైతే నాగేష్కి టికెట్ ఇచ్చారో అప్పుడే కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణ విజయం ఖాయం అయిపోయిందని,కావాల్సింది మెజారిటీ ఎంతన్నదే మాత్రమే అని, ప్రతీ పల్లె,ప్రతీ గడప కాంగ్రెస్ వైపే ఉందని ముఖ్యంగా మహిళలు ఆత్రం సుగుణ ఆడ బిడ్డకు అండగా ఉన్నారని ఎల్లుండి జరగబోయే ఎంపీ ఎన్నికలలో భారీ మెజారిటీతో కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, సీనియర్ నాయకుల్‌రాజు,మహేందర్, షేక్,భోజన్న,అబుద్, ఉమేష్,సురేందర్, యూసుఫ్,రాము,రహీమ్,అబ్బు తదితరులు పాల్గొన్నారు.



సూర్య www.suryaa.com



## ఈవీఎం స్ట్రాంగ్ రూంల వద్ద నిరంతరం పటిష్ఠ నిఘా ఉంచాలి

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**నిర్మల్ ప్రతినిధి,మే10,సూర్య మేజర్ న్యూస్**

ఈవీఎం స్ట్రాంగ్ రూంల వద్ద నిరంతరం పటిష్ఠ నిఘా ఉంచాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆదేశించారు. శుక్రవారం వివిధ రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో గల ఈవిఎం స్ట్రాంగ్ రూం తలుపులు తెరిచి, ఖానాపూర్ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబందించిన ఈవీఎంలను కలెక్టరేట్ సమీపంలో గల ఈవీఎం గోదాంలోకి పోలీసు బందోబస్తు నడుమ తరలించారు. అనంతరం వివిధ రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో ఈవీఎం గోదాం కు సీల్ వేశారు. ఈవీఎం స్ట్రాంగ్ రూంల వద్ద విధులు నిర్వర్తించే సిబ్బంది ప్రతీక్షణం అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఎన్నికల పర్యవేక్షకులు శ్రీనివాస్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు శ్రావణ్ రెడ్డి, రవికుమార్, గంద్రత్ రమేష్, సిరికొండ రమేష్, ఎంబడి రాజేశ్వర్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పీవీ రావు జన్మదినోత్సవ వేడుకలు

**భైంసా,మే 10,సూర్య మేజర్ న్యూస్**

మాల మహానాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వ్యవస్థాపక అధ్యక్షులు కీర్తిశేషులు పివి రావు 72వ జన్మదిన ఉత్సవంను భైంసా నరసింహనగర్ బుద్ధ విహార్ లో భైంసా డివిజన్ టీం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకోవడం జరిగింది. పి.వి రావు దళిత సమాజంలో విభజన లేకుండా అందరినీ సమానంగా అభివృద్ధి చేయాలని రాజ్యాంగబద్ధంగా కల్పించిన హక్కులను అందరూ సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి చూపిన మార్గంలో నడిచి అభివృద్ధి చెందాలని దళిత సమాజంలో విషమతలకు తావు లేకుండా కలిసిమెలిసి ఉంటేనే ఎస్సీలు బాగుపడతారని వర్గీకరణ ద్వారా ఏమీ సాధించలేమని వర్గీకరణ ద్వారా ఎస్సీల మనోభావాలు దెబ్బతిని వారి ఐక్యతకు భంగం వాటిల్లుతుందని వారి హక్కులను వారు ఐక్యంగా పోరాడి సాధించుకోలేరని నిరంతరంగా పోరాడి చట్టబద్ధతలేని వర్గీకరణను సుప్రీంకోర్టు ద్వారా తిరస్కరించాటానికి నిరంతరంగా కృషి చేశారని, ఆయన ఆశయాలు నెరవేర్చటానికి అందరూ కృషి చేయాలని వక్తలు కొనియాడారు. అపర మేధావి అయినా పీవీ రావు సమాజంలో అందరినీ ఏకతాటిపై తీసుకురావడానికి రాష్ట్రమంతా తిరిగి తమ ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా నిస్వార్థంగా పోరాటం చేశారని తెలియజేశారు. ఆయన చేసిన సేవలు దళిత సమాజం ఎన్నటికీ మర్చిపోలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో భైంసా టీం డివిజన్ అధ్యక్షులు లక్ష్మణ్ జాడే గౌరవ అధ్యక్షులు దాసరి రాజారాం, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ ధర్మాజీ చందానే, టీం ప్రధాన కార్యదర్శి గుండేరావు పుండలిక్, కార్యవర్గ సభ్యులు పోతన గుండేరావు రమేష్ పవర్, విజయ్ పవర్, బిఎస్ఐ భైంసా పట్టణ అధ్యక్షులు ప్రసంజిత్ హేమ్లే తదితరులు పాల్గొన్నారు.



## పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామం

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్**

**నిర్మల్ ప్రతినిధి,మే10,సూర్య మేజర్ న్యూస్**

పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం సాయంత్రం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ, పోలింగ్ ఏర్పాట్ల పై జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా



ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సంబందించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలనీ సూచించారు. సీ విజిల్ యాప్ లో, 1950 టోల్ ఫ్రీ నంబర్ కు ఫిర్యాదులు అధికంగా వచ్చే అవకాశం ఉన్నందున సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. అన్ని రకాల స్క్వాడ్ సిబ్బంది మరింత అప్రమత్తంగా పని చేయాలని అన్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో రాజకీయ ప్రకటనలకు మీడియా మానిటరింగ్ అండ్ సర్టిఫికేషన్ కమిటీ (ఎంసీఎంసీ) అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని ఆదేశించారు. ఓటర్లకు పోలింగ్ పై అవగహన పెంచేందుకు నమూనా పోలింగ్ కేంద్రాలు (మోడల్ పోలింగ్ కేంద్రాలు) ఏర్పాటు చేయాలన్నారు. నిర్దేశించిన మార్గాలలో మాత్రమే రూట్ ఆఫీసర్ల సమక్షంలో ఈవీఎం యంత్రాల తరలించాలాన్నారు. ఓటర్ గుర్తింపు స్లిప్పుల పంపిణీ ప్రక్రియ దాదాపు పూర్తయిందని, వర్షాలు కురిసేఅవకాశం ఉన్నందున పోలింగ్ సామాగ్రి తరలింపులో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. డబ్బు, మద్యం పంపిణీని అరికట్టాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రానికి పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా టెంట్లు, ఫ్యాన్లు, త్రాగునీరు, విద్యుత్, అత్యవర మందులు, వైద్య సిబ్బందిని ఏర్పాటు చేయాలని అన్నారు. పోలింగ్ శాతానికి సంబందించిన రిపోర్టులను సమయానికి పంపాలని, అన్ని పోలింగ్ కేంద్రాల్లో వంద శాతం వెబ్ కాస్టింగ్ చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఎన్నికల నోడల్ అధికారులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డీఆర్వో భుజంగ్ రావ్, ఆర్ డి ఓ రత్నాకళ్యాణి, డీఈవో రవిందర్ రెడ్డి, డీఆర్డీఓ విజయలక్ష్మి, డీపీఆర్వో విష్ణువర్ధన్, డీపీవో శ్రీనివాస్, ఇతర జిల్లా నోడల్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కేసును ఛేదించిన పోలీసులు... దొంగ అరెస్టు



**కాసిపేట,మే 10, సూర్య మేజర్ న్యూస్**

జల్సాలకు అలవాటు పడి యువకులు దొంగతనాలు చేయడం ఇటీవల కాలంలో విపరీతం అయింది. ఎక్కువగా పట్టణాలల్లో జరిగే చైన్ స్నాచింగ్, ఇప్పుడు పల్లెటూర్లలల్లో కూడా పాకింది. ఇలాంటి కేసే కాసిపేట మండలంలోని లంబడి తండా (డి) గ్రామంలో చోటు చేసుకుంది. గత నెల 28 వ తేదీన నిద్రిస్తున్న మహిళ మెడ నుండి బంగారు పుస్తేల తాడు ను దొంగలు దొంగలించి పారిపోగా, పోలీసులు వారిని పట్టుకున్నారు. బట్టు చరణ్, బొమ్మేన అశోక్ లు జల్సాలకు అలవాటుపడి సులభంగా డబ్బులు సంపాదించొచ్చు అనే దురుద్దేశంతో, రాత్రి వేళల్లో ఆడవాళ్ళు బయట పడుకుంటే వాళ్ళ ముఖంపై కారం చల్లి మెడలో విలువైన ఆభరణాలు తీసుకెళ్ళాలనే ఉద్దేశ్యంతో లంబాడి తండా లో దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నారని పోలీసులు తెలిపారు. మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి, దేవాపూర్ ఎస్ఐ ఆంజనేయులు కలిసి నేరస్థుల కోసం వేతుకుతుండగా మండలంలోని యాప (కొండాపూర్) ఎక్స్ రోడ్డు వద్ద నేరస్థుల కోసం వెతుకుతుండగా పోలీసులను చూసి దొంగలు పారిపోతుండగా వారికి పట్టుకొని విచారించగా నేరాన్ని ఒప్పుకున్నారు. వారి దగ్గర నుండి తులం నర గల బంగారు పుస్తెల తాడు, ఒక సెల్ ఫోన్ ను ను స్వాదినపర్చుకున్నట్లు తెలిపారు. బట్టు చరణ్ పట్టుబడగా, బొమ్మేన అశోక్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. సిఐ శశిధర్, ఎస్ఐ ఆంజనేయులు, హెడ్ కానిస్టేబుల్ అజయ్ కుమార్, కానిస్టేబుల్లు తిరుపతి, జయచంద్ర, సంపత్, అనిల్ కుమార్, రవి గౌడ్, శ్రీనివాస్, మల్లిఖార్జున్, హొూమ్ గార్డ్ ఆఫీసర్ రమేష్ లను రామగుండం సీపీ శ్రీనివాస్ అభినందించారు.

## జిల్లాలో 609 మంది ఇంటి నుంచి ఓటేశారు



**నిర్మల్ ప్రతినిధి ,మే 10, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లాలోని నిర్మల్, ఖానాపూర్, ముధోల్ నియోజకవర్గాల్లో 85 సంవత్సరాలు పైబడిన వృద్ధులు, పోలింగ్ కేంద్రాలకు రాలేని వికలాంగులకు ఇంటి నుంచి ఓటింగ్ సదుపాయాన్ని కల్పించారు. ఇందులో మొత్తం 636 మందికి హెూం ఓటింగ్కు దరఖాస్తు చేసుకున్నారు. 609 మంది ఓటర్లు హెూం ఓటింగ్ సౌకర్యాన్ని వినియోగించుకున్నారు.

## అంబేద్కర్ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలని వినతి

**నిర్మల్ ,మే 10, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని దివ్య నగర్లో ప్రభుత్వ భూమిని కాపాడాలని నేత ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డికి అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఆ స్థలంలో నిరుద్యోగులకు ఉపయోగపడేలా అంబేద్కర్ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలని కోరారు. ఇందులో యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్, వెంకటస్వామి, సంతోష్, చరణ్ మౌర్య తదితరులు ఉన్నారు.



## 48 గంటల సమయం పరిమితిని పకడ్బంధీగా అమలు చేయాలి

**జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**

**మంచిర్యాల,మే10, సూర్య మేజర్ న్యూస్ :**

లోకసభ ఎన్నికలు-2024లో భాగంగా పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని జిల్లాలో ఈ నెల 13న పోలింగ్ జరుగనున్న నేపథ్యంలో 48 గంటల సమయం పరిమితిని పకడ్బంధీగా అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. లోక్సభ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ప్రచార కార్యక్రమాలలో భాగంగా ఈ నెల 11వ తేదీ సాయంత్రం 4 గం॥ల నుండి భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు బల్క్ ఎస్.ఎం.ఎస్.లపై నిషేధం అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక నంబర్ను ఏర్పాటు చేసి బల్క్ ఎస్.ఎం.ఎస్.ల సంబంధిత మొబైల్ నెట్వర్క్ ప్రొవైడర్లపై ప్రత్యేక దృష్టి సారించాలని, సదరు ఎస్.ఎం.ఎస్.ను పంపుతున్న వారిని గుర్తించి ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రచార సమయంలో బల్క్ ఎస్.ఎం.ఎస్.లను గుర్తించి ఎన్నికల రిటర్నింగ్ అధికారి ద్వారా ఎన్నికల సంఘానికి సమాచారం అందించడం జరుగుతుందని, సంబంధిత ఎస్.ఎం.ఎస్.ల ధర ప్రకారం లెక్కించి సదరు రాజకీయ పార్టీ ఖర్చులలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. సహాయ రిటర్నింగ్ అధికారులు సైలెన్స్ పీరియడ్లో ఎస్.ఎం.ఎస్.ల ప్రసారాలపై తీసుకోవలసిన చర్యలు, పాటించవలసిన నియమాలను తహశిల్దార్లు, మున్సిపల్ కమీషనర్లు, ఎం.సి.సి. బృందాలు, రాజకీయ పార్టీలు, పోటీలో ఉన్న అభ్యర్థులు, వారి ద్వారా నియమించబడిన పోలింగ్ ఏజెంట్లకు తెలియజేసి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.